**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:74 | బుధవారం,అక్టోబర్ 8, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# తెలంగాణ టీడీపీ బలోపేతంపై చంద్రబాబు దృష్టి



- తెలంగాణ టీడీపీ నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సుదీర్ఘ సమావేశం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక, సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా చర్చ
- రెండు, మూడు రోజుల్లో 638 మండల, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని నిర్ణయం
- అనంతరం పార్లమెంట్ కమిటీల నియామకంపై నేతల అభిప్రాయం
- 1.78 లక్షల సభ్యత్వాలు నమోదు చేసినట్లు చంద్రబాబుకు నేతల వివరణ
- రాష్ట్ర అధ్యక్ష నియామకం ఆలస్యమైతే ముఖ్య నాయకులతో కమిటీ ఏర్పాటు చేయాలని నేతల విజ్ఞప్తి
- సమర్థవంతమైన నాయకత్వం ఉన్నవారికి అధ్యక్ష బాధ్యతలు: సీఎం చంద్రబాబు

మిగతాది 2లో

# కరూర్ తొక్కిసలాట..

## బాధిత కుటుంబాలకు విజయ్ వీడియో కాల్



టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో మృతుల కుటుంబాలతో మంగళవారం విజయ్ వీడియోకాల్‌లో మాట్లాడారు. వారిని ఓదార్చిన ఆయన.. త్వరలో కరూర్‌లో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. పేజి 2లో ▶

## సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ..




కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వ విద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పేజి 2లో ▶

## అప్పుడు మోదీ ప్రశంసలు.. ఇప్పుడు 'టికెట్' వార్తలు: ఎన్నికల్లో పోటీపై గాయని స్పందన



# అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను: మంత్రి పొన్నం



హైదరాబాద్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. "పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం" అని అన్నారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం తనకు రాదంటూ అడ్లూరి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నానని.. ఇప్పటికీ మారకపోతే తర్వాత జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని అడ్లూరి వ్యాఖ్యానించారు.

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

## మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష | అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ



బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. పేజి 2లో ▶

## తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు




2 లో

## ఎన్డీఎస్‌ఏ నివేదిక మేరకే మేడిగడ్డ మరమ్మతులు: ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

2 లో

## గెలిపించాక పార్టీ మారితే తుక్కుతుక్కు చేస్తాం.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరికలు

2 లో

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో లేను:

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో తాను లేనని మాజీ మేయర్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్ తెలిపారు

2 లో

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై పిటిషన్లపై విచారణ వాయిదా

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ నివేదికపై దాఖలైన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు నవంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుకు రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎస్.కె. జోషి, స్మితా సబర్వాల్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వులను నవంబర్ 12 వరకు పొడిగించింది.



# తెలంగాణ టీడీపీ బలోపేతంపై చంద్రబాబు దృష్టి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ తెలుగుదేశం నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలతో సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు సుదీర్ఘంగా సమావేశం అయ్యారు.

సమావేశంలో తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుని ఎంపిక, పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా చర్చించారు. ఇప్పటికే కసరత్తు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. పార్టీ బలోపేతంలో భాగంగా రెండు, మూడు రోజుల్లో 638 మండల, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. తరువాత పార్లమెంట్ కమిటీలను నియమించాలని నిర్ణయించారు.

తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వాలు నమోదు చేసినట్లు నాయకులు చంద్రబాబుకు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి నాయకత్వాన్ని అందించడం ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీలో యాక్టివ్‌గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం గురించి నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుని నియామకం ఆలస్యం అయ్యేటట్లు అయితే, ఈ లోపు ముఖ్య నాయకులతో కలిపి రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు.

అందరి అభిప్రాయాలు తీసుకున్న చంద్రబాబు, కమిటీల నియామకం పూర్తి చేసుకుని పార్టీ యాక్టివిటీ పెంచాలని సూచించారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇచ్చేవారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రమ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పోగాకు జైరామ్ తదితరులు హాజరయ్యారు.

## తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

# మీరు సగం.. మేము సగం:

## విజయానికి ఇది ఒప్పందం!

**ఎన్నికల షెడ్యూల్: బిహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.**

**ఓట్ల లెక్కింపు: నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది.**

**ఎన్నికల కోడ్: షెడ్యూలు ప్రకటించిన సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.**

**అసెంబ్లీ గడువు: ప్రస్తుత బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది.**

**ప్రధాన కూటములు: అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగఠ్‌బంధన్ మధ్య పోరు జరగనుంది.**



బిహార్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చింది. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి.అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగఠ్‌బంధన్ సీట్ల పంపకాలపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా , జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా , చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్‌జనశక్తి పార్టీ , ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ భాగం. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఎల్‌జేపీకి భాజపా 25 సీట్లు ఆఫర్ చేసింది. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా పాసవాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఆయన వాటాకు వెళ్లే స్థానాల సంఖ్య పెరిగితే, మాంఝీ-కుశ్వాహాకు కేటాయించే సీట్ల సంఖ్యలో కోత పడే అవకాశం ఉంది. అదే జరిగితే వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఆఫర్ చేసి బుజ్జగించనున్నట్లు సమాచారం.

ప్పుడు మోదీ ప్రశంసలు.. ఇప్పుడు 'టికెట్' వార్తలు: ఎన్నికల్లో పోటీపై గాయని స్పందన

ఇదిలాఉంటే.. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి . అదే నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులాల దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో పాటు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (సర్), నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఎన్నికల అంశంగా నిలవనుంది. ఎన్డీఏ, ఆర్జేడీ నేతృత్వంలోని మహా గఠ్‌బంధన్‌ల (ఇండియా కూటమి) మధ్య హోరాహోరీగా పోరు సాగే అవకాశముంది.

# ఎన్డీఎస్ఏ నివేదిక మేరకే మేడిగడ్డ మరమ్మతులు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు.

"మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి" అని ఉత్తమ్ అన్నారు.

## గెలిపించాక పార్టీ మారితే తుక్కుతుక్కు చేస్తాం.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరికలు



మొదటిపేజీ తరువాయి

'స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు కష్టపడి గెలిపించాక అభ్యర్థులు పార్టీ మారితే వదిలిపెట్టం. వెయ్యి మందిని తీసుకొచ్చి వారి ఇంటి మీద దాడి చేసి.. తుక్కుతుక్కు చేస్తాం' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచాక పార్టీ మారితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఇది నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పార్టీ అభ్యర్థులందరికీ వర్తిస్తుందని తెలిపారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలనే వదిలిపెట్టలేదని, మిమ్మల్ని ఎలా విడిచిపెడతామని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో లేను:

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో తాను లేనని మాజీ మేయర్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్ తెలిపారు. తనకు టికెట్ కావాలని ఎవర్నీ అడగలేదని, అధిష్ఠానమే అభ్యర్థిని నిర్ణయిస్తుందని చెప్పారు. టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా కాంగ్రెస్ గెలుపు కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేయడానికి నలుగురి పేర్లను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. సీఎం సూచనలతో నవీన్‌యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిల పేర్లను అధిష్ఠానానికి పంపింది. వీరిలో ఒకరి పేరును ఏఐసీసీ అధికారింగా ప్రకటించనుంది.

# పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

**12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# కరూర్ తొక్కిసలాట..

## బాధిత కుటుంబాలకు విజయ్ వీడియో కాల్

మొదటిపేజీ తరువాయి

కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించి టీవీకేకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం.. ఆ తర్వాత సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు.. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది.

ఈ విషాదం వేళ విజయ్‌పై రాజకీయంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "ఇలాంటి బాధాకరమైన పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదు. ఇలాంటి సమయంలో నేను కరూర్‌కు వెళితే.. అసాధారణ పరిస్థితులకు దారితీయొచ్చు. త్వరలోనే బాధిత కుటుంబాలను కలుస్తా" అని ఇటీవల వెల్లడించారు. కాగా.. కరూర్‌లో ఘటనాస్థలిని సోమవారం ఎంఎన్‌ఎం అధినేత కమల్‌హాసన్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. తమిళగ వెట్రి కళగం(టీవీకే) సభలో తప్పు జరిగిందని, దానిని ఒప్పుకొని బాధితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దాన్ని కప్పిపుచ్చుకొనేలా ఇతరులపై నిందలు వేయడం సరికాదన్నారు.

# సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ..

మొదటిపేజీ తరువాయి

సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని.. ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని ధర్మేంద్ర ప్రదాన్ చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషలను మెరుగు పరచవచ్చని వెల్లడించారు. తెలంగాణలోని %బూజుఖ% ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష.. విద్యా సమానత్వం, గిరిజన సాధికారత, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నెరవేర్పు పట్ల అచంచలమైన నిబద్ధతను చూపిస్తుందని ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు సామాజిక అవసరాలను తీర్చడానికి ఆవిష్కరణ కేంద్రాలుగా ఉండాలన్నారు. త్వరలో సమ్మక్క సారక్క యూనివర్సిటీని సందర్శించి..కొత్త క్యాంపస్ కి శంకుస్థాపన చేస్తానని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

**సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో ఎలా ఉందంటే..**

సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో మధ్యలో సమ్మక్క సారక్కల పసుపు బొమ్మలను ఏర్పాటుచేశారు. సమ్మక్క, సారక్క దేవతల కుంకుమను సూచించేలా మధ్యలో ఎర్రటి సూర్యుడి బొమ్మతో లోగోను రూపొందించారు. ప్రశాంతమైన ఆధ్యాత్మిక కోణాన్ని జోడించే పీఠాలపై ఉన్న దైవిక ద్వయం.. గద్దెల చిహ్నాలను ఏర్పాటుచేశారు. గిరిజన దుస్తులు, సౌందర్యానికి అంతర్భాగంగా నెమలి ఈకలు ఏర్పాటుచేశారు. సాంస్కృతిక గౌరవం, ధైర్యం, సంప్రదాయాన్ని సూచించే రెండు కోణాల జంతువుల కొమ్ములతో కూడిన కిరీటాన్ని ఏర్పాటుచేశారు.

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ



మొదటిపేజీ తరువాయి

కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి.

సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింగ్వి, సిద్ధార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింగ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

## మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే పొడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 8**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీ లో శ్రీ వాల్మీకి బోయ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాని వరంగా ఇచ్చిన ఆదికవి శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూల మాల వేసి ఘన నివాళులర్పించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని , వాల్మీకి జయంతి ని పర్గత్ దివస్ అని కూడా పిలుస్తారు వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల



కవి అని, రామాయణాన్ని వ్రాశాడు అని,ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు. ఇతడే శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడు. ప్రచేతసుని పుత్రుడు కాబట్టి అతడు ప్రాచేతసుడు అని కూడా ప్రసిద్ధం అని పిఎసి పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. వాల్మీక రామాయణంగా అందరికీ తెలిసిన వాల్మీకంలో 23వేల శ్లోకాలు 7 కాండాలుగా (ఉత్తరకాండ సహా)విభజించబడి ఉన్నాయి. రామాయణంలో 4 లక్షల ఎనభై వేల పదాలు ఉన్నాయి. ఇది మహాభారత కావ్యంలో దాదాపుగా పావు వంతు భాగం అని, రామాయణం భారతీయ వాఙ్మయంలో ఆదికావ్యంగాను, దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధం అని, గొప్ప కవి అని , ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం అని, స్ఫూర్తిదాయకం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ఆలోచనలునేటి తరంలో ప్రతిఒక్కరికీ మార్గదర్శనం కావాలి

- **జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గం గ్రామంలో వాల్మీకి బోయ సంఘం లో వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి,నియోజకవర్గ ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం. సామాన్య ప్రజలకు రామాయణం అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించిన వాల్మీకిని అందరు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,భూపెల్లి శ్రీనివాస్,బోనగిరి నారాయణ, నోముల శేఖర్ రెడ్డి,ఎల్లల రాజిరెడ్డి, కొట్టాల మల్లేశం, పడిగేల స్వామి రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,స్వామి రెడ్డి,లోక శేఖర్,గంగయ్య ,కుదిదేల పెద్ద గంగారం ,చిన్న గంగారం ,భోగ రాజం ,భోగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**జన సముద్రం న్యూస్, కోహెడ,అక్టోబర్ 7: కోహెడ (ప్రసాదరావు)**

భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గావాయి పై కోర్ట్ లోపల అమానుశంగా దుండగుడు దాడి చేసిన హేయమైన దుర్మార్గపు దుశ్చర్యను నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన తీవ్రంగా ఖండిస్తూ, నల్ల బ్యాడ్జిలు ధరించి రాస్తారోకో, ధర్నా నిర్వహించగా ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు హాజరయ్యారు. అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మంద మల్లేశం అధ్వర్యంలో బీసీ నాయకులు సామజిక ఉద్యమ కారులు పార్టీలకతీతంగా రాస్తారోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాస్తారోకో కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రజక సంఘాల నాయకులు బసవరాజ్ శంకర్ మాట్లాడుతూ, దేశములో బడుగు బలహీన వర్గాల వారి ఎదుగుదలను చూసి కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. భారతదేశానికి



స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గావస్తున్న ఇంకా కులవివక్షను చూపిస్తూ బలహీన వర్గాల వారిని అణచివేసే ధోరణి మారాలని పాలకులు మతం మత్తులో కాకుండా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిపాలన చేయాలి అని అన్నారు. సాక్షాత్తు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పైనే దాడి చేయడం అంటే ఎవరి అండ లేకుండా ఒక మామూలు న్యాయవాది ఇంతటి ఘోరఅకృత్యానికి ఒడి కట్టడం సాధ్యమయ్యే పని కాదని ఈ దేశంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కి రక్షణ లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏంటి అని ప్రభుత్వాన్ని నిలదీశారు.దీని వెనక ఎవరి హస్తం ఉందో సమూలంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ పరువు తీసిన దుండగుణికి సరైన శిక్ష పడే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘోరకృత్యాలు భవిష్యత్తులో మళ్లీ ఎప్పుడు జరగకుండా కఠినమైన చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో ధర్నా కార్యక్రమంలో కోహెడ మండల దళిత సంఘాల నాయకులు, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్,మాజీ సర్పంచులు గోరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, నాయకులు వేల్పుల వెంకటస్వామి బందెల బాలకిషన్ రాగుల శ్రీనివాస్, మైల తిరుపతి చింతకింది శంకర్ తలారి నరసయ్య బందెల రాజమౌళి వేల్పుల మహేష్ మరాఠి శ్రీనివాస్ లింగంపల్లి సత్యనారాయణ చిట్యాల అశోక్ పద్మా రెడ్డి బాల్ రెడ్డి దూలం శ్రీనివాస్ గౌడ్ గాజుల రవీందర్ అబ్దుల్ రఫీ, పద్మా రెడ్డి, దాసు, వేముల శ్రీనివాస్, బోలుమల్ల శ్రీనివాస్, బైరి సుధాకర్, మహంకాళి వెంకటయ్య, ఎండి చాంద్ పాషా, మొగురం నర్సయ్య, గజ్జెల ప్రవీణ్, తలారి శంకర్, వేల్పుల ఆశీర్వాద్, పొన్నాల రాజకుమార్, వేల్పుల రాజకుమార్, పొన్నాల భూమయ్య తదితరులు ఈ రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనను తెలిపారు

## సుప్రీమ్ కోర్ట్ పై దాడి అంటే దేశ గౌరవంపై దాడి: హ్యూమన్ రైట్స్ సభ్యులు

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**




సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడు. అది మన ప్రజాస్వామ్యానికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయం. అక్కడే మన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయమన్న విశ్వాసం నిలుస్తాయి. అలాంటి మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ గారిపై కేవలం వ్యక్తిగత దాడి కాదు, ఇది భారత రాజ్యాంగం మీద దాడి, ప్రజాస్వామ్యం మీద దాడి, న్యాయం మీద దాడి. భారతదేశానికే ఘోర అవమానం. న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది. న్యాయమూర్తి గౌరవం కూలిపోతే, దేశ ప్రతిష్ఠ కూలిపోతుంది. ఇది ప్రతి భారతీయుడికి అవమానం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హ్యూమన్ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు (కెవిఆర్), కోట అంజయ్య అన్నారు.

## ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం ఉంటుంది

- **వాల్మీకి జయంతి ఉత్సవాల్లో కలెక్టర్ హైమావతి**

**జనసముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్ 7: ( కోహెడ ప్రసాదరావు)**

ఈ జగత్తు ఉన్నంతవరకు రామాయణం ఉంటుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొన్నారు . వాల్మీకి జయంతి సందర్భంగా వారికి పూల మాల వేసి ఘన నివాళులు



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి దినం జాతిని గుర్తుంచుకునే రోజు అని, ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని కొనియాడారు. ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన అయిన వాల్మీకి. తొలుత ఈయన దుర్వ్యసనాలకు గురి అయినప్పటికిని, నారదముని బోధతో జ్ఞానోదయం పొంది రామాయణాన్ని రచించాడని గుర్తు చేశారు. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ముఖ్యంగా ప్రాథమిక విద్యాభ్యాసంలోని పెద్దబాలశిక్ష అనే పుస్తకంలో అన్ని అంశాలతో కూడినవి నేర్చుకోవడం జరుగుతుందిదని అన్నారు.ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని, అది జీవిత పరమార్థాన్ని తెలుపుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పిసిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాంప్ భూమిని పరిరక్షించాలి

- **చర్మ కార్మికులకు సంబంధించినలిడి క్యాంపుస్థలంలో లెదర్ పార్కు నిర్మించాలి.**

**జన సముద్రం న్యూస్ మధిర..**




మధిర మున్సిపాలిటీ లో ఉన్నటువంటి మడుపల్లి, తాళ్లూరుమార్గం మధ్యలో ఉన్నటువంటి సర్వే నెంబర్ 701 లో 28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని లెదర్ పార్కు కోసం 2002లో అప్పటి ఉమ్మడి ఏపీ ఆంధ్ర ప్రభుత్వం కేటాయించింది. సర్వే అనంతరం 2003లో లిడికాంప్ కు స్థలం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పటి జిల్లా కలెక్టర్ అరవిందు కుమార్ గారి ఆదేశాల మేరకు సంఘ సభ్యుల వాటా ధనముగా బ్యాంకు ఖాతాలో 15 లక్షలు జమ చేశారు. జిల్లా పరిశ్రమల శాఖలో అంబేద్కర్ లెదర్ ఇండస్ట్రియల్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. లెదర్ పార్కు సహకారం అయితే మధిర మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో చర్మ కార్మికులకు చెప్పులు కుట్టే చర్మ కార్మికులకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి.. గతంలో కూడా సంబంధిత అధికారులతో తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా చర్మ కార్మికులను ప్రభుత్వం గుర్తించి లిడ్ క్యాంప్ స్థలంలో లెదర్ పార్క్ నిర్మించాలని మేకల రాజా మాదిగ. పత్రికా ప్రకటనలో తెలియజేశారు

## రోడ్డు మరమ్మతులు చేపిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 8**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన కాలనీ బస్ స్టాప్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంటలు పడిందని సమాచారం మేరకు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను దగ్గరుండి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంటలు పడిందని, దీని వలన వాహనదారులు కింద పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ అసోసియేషన్ వారి సమాచారం మేరకు రోడ్డు ప్యాచ్ పనులు చేపట్టామని చెప్పడం జరిగింది, అలానే, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ



ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, దేవి వారి సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో మంత్రి సీతక్క పర్యటన

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 7**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కేకే మహేందర్ రెడ్డి పర్యటించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికులను కలిసి వారు నేసిన చీరలను నేరుగా పరిశీలించారు మంత్రి సీతక్క అక్కడ పనిచేస్తున్న నేత కార్మికులతో మాట్లాడారు చీరల తయారీ విధానం నాణ్యత వస్త్ర డిజైన్లు వంటి అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవసరాలను తెలుసుకున్నారు నేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రానున్న కాలంలో నేతన్నలకు 64 లక్షల చీరలను ఆర్డర్ ఇవ్వనున్నారు. మంత్రి సీతక్క వెంట చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్ గడ్డం నర్సయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ కోడం అమర్ ఆకునూరి బాలరాజ్ కాముని వనిత ఎనుముల స్వరూపారెడ్డి కోడం సుధా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

● **అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) బి రాజా గౌడ్**

**జగిత్యాల అక్టోబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ కమిటీ యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ బి.రాజా గౌడ్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం ఛాంబర్ లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంటు యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని వీటిని ఏదైనా యాజమాన్యం అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై తగిన శ్రద్ధ వహించాలని, వెంకటరమణ బయో మెడికల్ వేస్ట్ ఇన్సినరేషన్తో టైయాప్ కావాలని



తెలిపారు.ఎవరు కూడా మున్సిపల్ కు సంబంధించిన వాహనాలలో బయో మెడికల్ వేస్ట్ చెత్తను పారవేయకూడదని అలా జరిగినచో వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 302 ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయని కానీ వీటిలో కొన్ని ఆసుపత్రులు టైయప్ కాలేదని వారందరూ విధిగా టైయప్ చేయించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని ఆర్ఎంపీ/ పీఎంపీ లందరూ ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ఆర్.ఎం.పి, పి.ఎం.పి ప్రాక్టీషనర్లు కూడా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి ,ఆర్ఎంఓ డాక్టర్ సుమన్,ఐఎంఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్, మున్సిపల్ కమిషనర్లు హెచ్ ఎం స్పందన,మోహన్, మనోహర్,రవీందర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వెంకటరమణ ఇన్సురనేషన్ సిబ్బంది, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ లు కటుకం భూమేశ్వర్,తరాల శంకర్ హెచ్, ఈ ఓ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# భవాన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు తీసుకోవాలని

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07**

మల్కాజిగిరి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మల్కాజిగిరి మండల అధ్యక్షులు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బంగారు మల్లేష్ చారి విశ్వబ్రాహ్మణులు భవన నిర్మాణ కార్మికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు ఆఫీసులోని కలవడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రతి ఒక్కరూ భవాన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు తీసుకోవాలని దాంట్లో ఉండే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు



వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి ఆరు లక్షల ఇన్సూరెన్స్ కార్డు ఉంటుందని మ్యారేజ్ గిఫ్ట్ కింద 30వేల రూపాయలు వస్తుందని పరిస్థితి కింద 30 వేల రూపాయలు వస్తుందని. ఏదైనాఅనుకోని ప్రమాదమైన జరిగినప్పుడు ఆరు లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని దీన్ని పెద్ద ఎత్తున సంక్షేమపతకాలు వినియోగించుకొవలని ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు ఇప్పించే బాధ్యత తీసుకోవాలని, ముందుకొచ్చినందుకు అభినందిస్తూ మీకు పూర్తి సహకారం హేమంత్ పటేల్ మరియు నా సహకారం కూడా పూర్తిగా ఉంటుందని అట్లాగే దసరా శుభాకాంక్షలు తెలియజేసారు.విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శినేదునూరి శ్రీనివాస్ చారి మండలఉపాధ్యక్షుడు శ్రీమంతుల సుధాకర్ చారి మండల ప్రచార కార్యదర్శివెంకటేష్ చారి బాల్నగర్ మండల ప్రధాన కార్యదర్శిరెడ్డప్ప చారి జగదీశ్ చారిగోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జంగల్ జమీన్ కోసం ,ఆదివాసి గిరిజన హక్కుల కోసం, పోరాడి అమరుడైన, అమరుడు కొమురం భీమ్ ఘన నివాళులు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ 07**

జల్ జంగల్ జమీన్ కోసం ఆదివాసి గిరిజన హక్కుల కోసం పోరాడి అమరుడైన అమరుడు కొమరం భీమ్ కు ఉట్నూరు మండల కేంద్రంలోని, కేబి కాంప్లెక్స్ లోని కొమురం భీం విగ్రహానికి ప్రజా సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుబానోత్ రామారావు గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ నాయక్ మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడే జెవంతరావు. గిరిజన నాయకులు సెడ్మీకి సీతారాం.లు మంగళవారం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆదివాసి హక్కుల కోసం, జల్ జంగల్ జమీన్ కోసం , పోడు భూముల హక్కుల కోసం, ఉద్యోగ , ఉపాధి కోసం, అమరుడు కొమురం భీము ఆశయ సాధన కోసం, ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దేశవ్యాప్తంగా జరుగుతున్న న్యాయమైన ఆదివాసి గిరిజన పోరాటాలు వర్ధిల్లాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, విద్య ,ఉపాధి ,వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ,గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన భూములకు నీటి సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల అణిచివేతలను వ్యతిరేకంగా సంఘటితం కావాలనివారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సార్ మేడి జిల్లా అధ్యక్షులు దుర్గ పటేల్, రాథోడ్ శేష రావు, రాథోడ్ లాల్ సింగ్, చవాన్ రవీందర్ ,ఆడే దేవురావు, పంద్రం జయవంత రావు. మాజీ ఎంపీపీ మాజీ వైస్ ఎంపీపీ స లీం, రాధాబాయి. వినాయక్ రావు తదితరులు పాల్గొన్నారు .

# గత కొంతకాలంగా పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు. ప్రజా ప్రతినిధులు. వచ్చేశాయి స్థానిక సంస్థల ఎన్నికలు.



పెద్ద పెద్ద భవంతుల నిర్మాణాల మీద ఉన్న శ్రద్ధఇరుకువీధుల మీద చూపెట్టనిభద్రాచలం గ్రామపంచాయితీ.

● గోదావరి వరదలు, వర్షాకాలం కావడంతో విష సర్పాలు తిరుగుతుంటాయి, గ్రామ పంచాయితీ వారు తగు చర్యలు తీసుకోవాలి.

● ఇరుకు సందులలో, రోడ్లు సైడు కాలువలు నిర్మించాలి.

జనసముద్రం న్యూస్ జూలై 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

దివ్య క్షేత్రం గా ప్రసిద్ది చెందిన భద్రాచలం లో అనధికారికంగాసుమారు 60 వేల మంది కి పైగా ప్రజలు నివసిస్తున్నారు. గతంలో టౌన్షిప్ గా, మున్సిపాలిటీగా కొద్ది కాలం పని చేసిన అనుభవం భద్రాచలం గ్రామపంచాయతీకి ఉన్నది. ఇంటి పన్నులు, ఆక్షన్స్, ఇతర వేలంల ద్వారా మరియు రామాలయం నుండి కూడా గ్రామ పంచాయితీకి ఆదాయం వస్తున్నది. ఈ ఆదాయం మొత్తం సంవత్సరానికి సుమారు ఏడు కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా, ఈ ఆదాయానికి త గినట్లు భద్రాచలంలో అన్ని ప్రాంతాల లో అభివృద్ధి పనులు జరగడంలేదని వార్డులలోని ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం దివ్య క్షేత్రం పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం కావడం వల్ల ప్రతినిత్యం, శని, ఆదివారాలు , పండుగల రోజులు, శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి మొదలగు ర్వదినాలలో వేల సంఖ్యలో భక్తులు దివ్య క్షేత్రం భద్రాచలానికి వస్తారు. పాపికొండలు చూడడానికి భద్రాచలం మీదుగా వెళ్లే వారి సంఖ్య కూడా వేలలోని ఉంటుంది. ఈ కారణంగా భద్రాచలం వచ్చిన భక్తులు బస చేయడానికి కావలసిన వసతి గృహాల( లాడ్జీ లు)కూడా అధిక సంఖ్య లోనే నిర్మాణం అవుతు న్నాయి. గ్రామపంచాయతీ గా ఉన్న పట్టణం లో2 రెండులేక.3 అంతస్తుల కు మించి ఇండ్లను నిర్మించ కూడదని తెలిసినప్పటికీ అధిక అంతస్తుల భవనాల నిర్మాణం జరుగుతూనే ఉన్నది. ఇది ఇలా ఉండగా పట్టణం అభివృద్ధిలో కూడా వివక్ష చూపుతున్నారని అభివృద్ధి జరగని ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా టీటీడీ చౌల్ట్రీకి వెళ్లే మార్గంలో రంగనాయకుల గుట్ట పై ఉన్న ఇరుకు సందులలో గత పదేళ్లుగా రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల నిర్మాణాలు కూడా జరగడం లేదు, రోడ్లు, సైడు కాలువలు లేకపోవడం పారిశుధ్య పనులు సక్రమంగా లేకపోవడం తో గ్రామపంచాయతీ అజమాయిషి కరువై, పిచ్చి చెట్లు పెరగడం వల్ల, విష సర్పాల సంచారం కూడా జరుగుతోంది. గతంలో ఈ ప్రాంతంలోని ఒక మహిళ పాము కాటుకు గురై 10 రోజులు ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవడం కూడా జరిగింది. ఈ విషయం పంచాయతీ వారికి తెలియజేసి రోడ్లు, డ్రైన్స్ నిర్మించమని గ్రామ పంచాయతీ వారికి దరఖాస్తు చేయడం కూడా జరిగింది. బెల్లం చుట్టూ ఈగల్లాగా, పెద్ద భవంతుల నిర్మాణాల పట్ల అధిక శ్రద్ధ చూపిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది ఇరుకువీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు అసలే వర్షాకాలం విషపురుగులు తిరుగుతుంటాయి ఇకనైనా గ్రామపంచాయతీ వారు ఇరుకువీధుల ప్రాంతాల పట్ల శ్రద్ధ పెట్టి, రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.





● **దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని చూస్తున్న రిటైర్ కాబోతున్న గ్రామ పంచాయితీ అధికారులు.**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

ఈ అక్టోబర్, నవంబర్ నెలలో స్థానిక సంస్థల కు ఎన్నికలు జరుగుతాయి గత కొంతకాలంగా సైడు కాలువలు, డ్రైన్సు మొదలగు పనులు భద్రాచలం గ్రామపంచాయతీలోని కొన్ని ప్రాంతాలలో జరుగక పోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం సైడ్ కాలువల నిర్మాణాలు సక్రమంగా జరగకపోవడం వల్ల సైడు కాలువల ద్వారా వెళ్లాల్సిన మురికి నీరు ఎక్కడివి అక్కడే నిలిచిపోతున్న కారణంగా అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం కూడా లేకపోలేదు. వీటికి తోడు రెయిన్ సీజన్ ప్రారంభం కావడంతో విష జ్వరాలు మొదలగు సీజనల్ వ్యాధులతో ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలు వైద్యం చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద పడిగాపులు కాస్తున్నారు, ఇది ఇలా ఉండగా, గ్రామంలోని అన్ని వార్డులలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సిన భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు,పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాల వైపు మాత్రమే దృష్టి సారిస్తూ .ఆమ్యామ్యాల. కోసం వెంపర్లాడటం తో మిగతా ప్రాంతాలలో ఖరాబైన పనులపై దృష్టి పెట్టకపోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా తమ నిరసనను తెలియజేస్తున్నా గ్రామ పంచాయితీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు. రంగనాయకుల గుట్ట ప్రాంతంలో చిన్న చిన్న వీధులకు, సైడ్ కాలువలకు, సైడ్ డ్రయి న్స్.కుగత10 ఏళ్ల నుండి పనులు జరుగక గడ్డి చెత్త పెరిగిపోయి విష సర్పాల వల్ల ప్రమాదాలు కూడా జరిగాయని గ్రామపంచాయతీ ఈవోకు మొరపెట్టుకు న్నా నేటికీఆపనులు జరగలేదని అక్కడి ప్రజలు బాధను వ్యక్తం చేశారు. సంవత్సరానికి సుమారు 7 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే భద్రాచలం గ్రామపంచాయతీలో, దీపం ఉండగానే అన్ని సర్దుకోవాలని చూసినట్లు త్వరలో విశ్రాంతి తీసుకోనున్నఅధికారుల ను బాధ్యతల నుండి తప్పించి ప్రజలకు మేలు చేయాలనికోరుతున్నారు. కనీసంస్థానిక సంస్థల కు పోటీ చేసే అభ్యర్థులు తమసొంత ఖర్చులతో నైనా ఈచిన్నపనులు పూర్తి చేస్తారని ఆయా ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

# శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం:

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 7**



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. “కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు.దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శన అని ఎస్పీ పేర్కొన్నారు.

# భువనగిరి యూనిట్ పెన్షనర్స్ సంఘం కార్యవర్గం ఎన్నిక..

● **అధ్యక్షులుగా తాడూరు కృష్ణయ్య..**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



ఎన్నికైన పెన్షనర్స్ సంఘం కార్యవర్గం సభ్యులు..

భువనగిరి యూనిట్ పెన్షనర్స్ సంగం సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ పవనంలో నిర్వహించారు ఈ సందర్భంగా యూనిట్ కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాడూరు కిష్టయ్య జిల్లా కార్యదర్శిగా మాటూరి చంద్రయ్య ఫైనాన్స్ సెక్రటరీగా డి ఆగయ్య అసోసియేట్ అధ్యక్షులుగా భువనగిరి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా ఎండి దావూద్ అలీ ఉపాధ్యక్షురాలుగా పి శోభారాణి జాయింట్ సెక్రటరీగా వి ప్రదీప్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి నరసింహా స్వామి పబ్లిసిటీ సెక్రటరీగా మచ్చ ఆంజనేయులు జిల్లా కౌన్సిలర్ లు గా కే సత్యనారాయణ రెడ్డి కే రవీందర్ ఎ నారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే మోహన్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి రేఖల ఆనందం ఎన్నికల అధికారి నరసింహారెడ్డి గౌరవ అధ్యక్షులు పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 7**



జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో మంగళవారం మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిగ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై వారు దిశా నిర్దేశం చేశారు.

# రింగ్ రోడ్ భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

● **రెవెన్యూ అధికారుల్ని ఆదేశించిన కలెక్టర్ హైమావతి**

**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 7: (కోహెడ ప్రసాదరావు)**



రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ గూర్చి రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, ఆయా మండలాల వారిగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించి ఆయా గ్రామాల వారిగా ఒక పక్క ప్రణాళిక తో భూ సేకరణ వేగవంతం చెయ్యాలనీ తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు వలన ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి క్లుప్తంగా వివరించాలి. ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ చంద్రకళ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7:**



ఆదికవి రామాయణ రూపకర్త శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ను నేన్నెలా మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఘనంగా నిర్వహించారు, శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి క్షీరాభిషేకంతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు, వాల్మీకి మహర్షి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రాసినటువంటి రామాయ ణం యొక్క విశిష్టతను భవిష్యత్తు తరాల వారు పాటించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వాల్మీకి (బోయ) కులస్తులు అబ్బర్ల రాజు, ముస్కే రామ్-లక్ష్మణ్, మీనుగు చిన్నన్న, బండి రాకేష్, గుజ్జుల బాణేష్, గోగురాజు, అబ్బర్ల శ్రీశైలం, సాయి, వెంకటేష్, అంజి, నరేష్, ముస్కే రాజేష్, సంతోష్, బానేష్, పవన్, శ్రీధర్, బన్నీ గణేష్, పాల్గొన్నారు

# దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో

● **ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**

**మేడ్చల్ దమ్మాయిగూడ, జనసముద్రం న్యూస్ 07 అక్టోబర్**



వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి రామాయణం మూల రచయిత అని, ఆయన జయంతి నాడు స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యాక్రమంలో డి.ఈ.ఈ. ఎస్. బాలమురళి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సిజేఐ పై దాడికి యత్నించడం తీవ్రంగా ఖండిస్తున్నాం

- కొండమడుగు నర్సింహ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.07) జనసముద్రం న్యూస్ భువనగిరి:–**
భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై ఓ మనువాద,మతోన్మాద న్యాయవాది దాడికి యత్నించిన ఘటనను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.దేశంలో బిజెపి



అధికారంలోకి వచ్చిన తర్వాత అభ్యుదయ వాదులకు,కవులకు,కళాకారులకు,రచయితలకు, ఉద్యమ నేతలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.ఇప్పుడు అత్యున్నత వ్యక్తి అయినా సిజెఐపై కూడా దాడికి ప్రయత్నించడం ఆందోళనకరమైన ఘటన అన్నారు.దేశంలో సంఘ్ పరివార్ వ్యాప్తి చేస్తున్న మత విద్వేషాలను ప్రతిబింబిస్తోందని అన్నారు.ఈ ఘటనను వ్యక్తిగత చర్యగా తోసిపుచ్చడమంటే,పెరుగుతున్న అసహన వాతావరణాన్ని విస్మరించడమేనని అన్నారు. మతతత్వ మూఢత్వం సిజెఐని కూడా లక్ష్యంగా చేసుకోవడానికి ధైర్యం చేసిందంటే ఇది విభజన మరియు విషపూరిత రాజకీయాల తీవ్రమైన ప్రమాదాన్ని బహిర్గతం చేస్తోందని, వాటిని నిస్సందేహంగా ఎదుర్కోవాలని అన్నారు. మతోన్మాదులతో, మనువాదులతో రాజ్యాంగానికి, అభ్యుదయ వాదులకు,అన్ని వర్గాల ప్రజలకు ప్రమాదం ఏర్పడిందని,దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని నర్సింహ కోరారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 7:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో అశ్వయుజ పౌర్ణమి రోజున రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం మనకు ఎంతో ఆదర్శప్రాయం అని అన్నారు. ఒక



బోయవాడిగా మొదలైన తన జీవన ప్రయాణం ఒక తపస్వి ఒక మహర్షిగా ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందారు. ఆటవిక జీవనం సాగించి, రామ నామంతో తపస్సును చేస్తే తన చుట్టూ పుట్ట ఏర్పడింది, వాల్మీకం అనగా పుట్ట నుండి ఉద్భవించారు కావున వాల్మీకి అనే పేరు వచ్చింది. ఆ తర్వాత వారు మన దేశానికి రామాయణం అనే మహాకావ్యాన్ని రచించి అందించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు, ఏజీఎం(పిసిఎస్) %ద% చీఫ్(ఓ%ద%ఎం) మదన్మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ సిహెచ్ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్ , డీజీఎం(సివిల్) అజజుల్ల ఖాన్ , డీజీఎం(పర్సనల్) డి కిరణ్ బాబు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు అధికార పార్టీకి లేదు

**జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం అక్టోబర్ 7**
మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గులాబీ జెండా ఎగురవేస్తాం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల్లో జన్నారం మండలంలో గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారు. ధీమా వ్యక్తం చేశారు జన్నారం మండలంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారిని గులాబీ ఖండువ కప్పి జాన్సన్ నాయక్ గారు పార్టీలోని ఆహ్వానించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వెళ్ళి ఓట్లు అడిగే పరిస్థితి లేదని ఒక యూరియా బస్తా ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు రైతులకు సమయానికి యూరియా ఇవ్వని ప్రభుత్వం ప్రజలకు ఏమి న్యాయం చేస్తుందని రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా జడ్పిటిసి ఎంపిటిసి స్థానాల గెలుపుకై పనిచేయాలనీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి హయాంలోనే ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో హరి ఓమ్ కు ఘనంగా నివాళులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు గొల్లపల్లి వినయ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మసూద్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రగతి నగర్ పద్మజ హాస్పిటల్ వద్ద ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో రాయెబరేలి లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాహుల్ గాంధీ గారి వీరాభిమాని అయిన హరి ఓమ్ ను కొందరు మతోన్మాదులు మూక హత్య చేయడాన్ని నిరసిస్తూ హరి ఓమ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని నివాళులర్పించి మాట్లాడుతూ దళిత యువకుడైన హరియోంను మూకదాడిలో చంపి హత్య చేసిన కేసులో ఎన్ ఎస్ యు ఐ%×% దేశవ్యాప్తంగా






వీధుల్లోకి వచ్చి న్యాయం కోసం పోరాడుతుంది. యోగి ఆదిత్యనాథ్ పాలనలో బహుజనుల హత్యలను ఇక సహించబోము. రాయ్‌బరేలిలో హరియోమ్ మూక హత్య మానవాళిని సిగ్గుపడేలా చేసింది. తన ప్రాణాలను కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ పేరును వాడుకుంటున్నప్పుడు, చెడ్డ వ్యక్తులు "మేము బాబా నుండి వచ్చాము" అని అంటున్నారు. ఇది యోగి రాజ్ యొక్క నిజమైన ముఖం. న్యాయం చేయడానికి బదులుగా, యుపి పోలీసులు నిందితులపై 'ఉద్దేశపూర్వకంగా హత్య' నేరాన్ని మోపారు, తద్వారా హంతకులు కొన్ని రోజుల్లో బయటకు వస్తారు. ఈ జాతి ఆధారిత హింస మరియు ద్వేషపూరిత నమూనాలను మేము అమలు చేయనివ్వము. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హరియోమ్ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షఫిక్ అహ్మద్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ పిట్టల బాలరాజ్ మహమ్మద్ జలీల్ అలీమ్ శరత్ రాఘవ వరుణ్ కాసిఫ్ దిలీప్ శివ కిరణ్ రిజ్వాన్ అభినవ్ కార్తీక్ వరుణ్ తేజ్ మణికంఠ సుభాష్ మల్లికార్జున్ చింటూ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు చేసి నీరు వృధా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.07) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ప్రధాన రహదారి పై మిషన్ భగీరథ పైప్ పగిలిపోవడంతో పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ ప్రధాన రహదారి పై మిషన్ భగీరద పైప్ పగిలిపోవడంతో గత చాలా కాలంగా నీరు వృధాగా పోతుందటం స్థానికుల ద్వారా విషయం తెలుసుకుని,సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే మరమ్మతులు చేసి నీరు వృధా



వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలుపగా సానుకూలంగా స్పందించి,వెంటనే నీరు వృధా పోకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యులు వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,నాయకులు సత్తి రెడ్డి, ఆంజనేయులు, వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్, మిషన్ భగీరద ఏఈ, హెచ్ ఆర్ డి సి అధికారులు, మున్సిపల్ అధికారులు,మిషన్ భగీరద అధికారులు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం కు ఘన నివాళి,

- రాష్ట్ర మంత్రులతో కలిసి భీమ్ కి నివాలు అర్పించిన గంజి రాజన్న,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మంచిర్యాల్, అక్టోబర్ 7:**



జోడెన్ ఘాట్ కొండల్లో ఆదివాసీ నాయక్ పోడు హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు ఘననివాలి అర్పించారు. 85 వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని వేలాది సంఖ్యలో ఆదివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న, మాట్లాడుతూ కొమరం భీం వర్ధంతి రాష్ట్ర పండుగ గా గుర్తించి అధికారికంగా నిర్వహించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి,గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ , మహిళా మంత్రి సీతక్క కి,ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కి, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఆదివాసీల తరుపుతన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మారినేని భూమేశ్, ప్రధాన కార్యదర్శి భూమిని సంజీవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట సత్యం ,తోట రాజు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.07) జనసముద్రం న్యూస్**



గుండాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని,అవి ఏ ఏ దశలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరు కూడా తమ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం గుండాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.ఆశ వర్కర్లు అందరూ కూడా తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.

# చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి" ..

- .సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని
- ముగిసిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ శిబిరం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7**






మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారు 50 మంది పారా లీగల్ వాలంటీర్లకు రెండు రోజుల శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జ్ శాలిని మాట్లాడుతూ చట్టాలను ప్రజల్లోకి గ్రామాల్లోకి తీసుకెళ్లాలని, వారిలో న్యాయ చైతన్యం కలిగించాలని చట్టాలపై అవగాహన లేని ప్రతి వ్యక్తి కూడా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించే విధంగా వారిని ప్రోత్సహించాలని, అందువల్ల వారిలో న్యాయ చైతన్యం పెరుగుతుందని చెప్పడం జరిగింది. శిక్షణ తరగతుల నిర్వహణలో భాగంగా ఈరోజు సిడబ్ల్యుసి చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, ప్రభుత్వ న్యాయవాది తోరణాల నగేష్ కుమార్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అయిన దాసరి నాగేశ్వరరావు, న్యాయవాదులు కమలకుమార్, విశ్వ, మొదలైన వారు వాలంటీర్లకు వివిధ రకాలైనటువంటి చట్టాల పైన అవగాహన కలిగించడం జరిగింది. ముగింపు కార్యక్రమాల్లో భాగంగా వాలంటీర్లకు పబ్లిసిటీ మెటీరియల్ పంచి చట్టాల పైన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పడం జరిగింది.

# జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్


**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్.07**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అమలు అవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, ఏటిసి ప్రిన్సిపల్ ఎన్. బాబు ఏటిసి ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఓయో హొటల్ భవనాన్ని సీజ్ చేసిన మున్సిపాలిటీ అధికారులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.07) జనసముద్రం న్యూస్ పోచారం:–**




అనుమతి లేని ఓయో హొటల్ భవనాన్ని పోచారం మున్సిపాలిటీ అధికారులు సీజ్ చేశారు.పోచారం మున్సిపాలిటీ అన్నోజి గూడలోని మార్కెట్ రోడ్డు సమీపంలోని భరత్ నగర్ లో ఉన్న ఈ భవనంలో ఓయో హొటల్ను నిర్వహిస్తుండడంతో స్థానికులు అభ్యంతరం తెలుపుతూ పోలీసులు,మున్సిపాలిటీ అధికారులు,జిల్లా ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన పోచారం మున్సిపాలిటీ ఆర్ఐ కోటా వెంకటేశ్వర్లు,సానిటరీ అధికారి సాయిరాజ్ సిబ్బందితో వెళ్ళి సీజ్ చేశారు.

# కార్మికుల సభ్యత్వంతోనే వేజ్ బోర్డులో అవకాశం- సీఐటీయూ

**జనసముద్రం రామకృష్ణాపూర్ అక్టోబర్ 07**

రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పలువురు సిఐటియు కార్మిక సమస్యలపై,కల్పిస్తున్న అవగాహన,వారు చేస్తున్న పోరాటాలకు ఆకర్షతులై యూనియన్ లో చేరడం జరిగింది.బ్రాంచ్ అధ్యక్షులు సాంబారి వెంకటస్వామి నాయకత్వంలో పిట్ సెక్రటరీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి చేతుల మీదుగా రాహుల్,కాసర్ల రంజిత్,మల్లేష్,సాయి శివకుమార్,కర్నే నవీన్,ఎండి ఫక్రుద్దీన్,దేవేందర్ లకు కండువాలు కప్పి వారిని యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ క్యాడర్ స్కీములపై నివేదిక మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని, అంగీకారం కుదిరిందని ప్రచారం చేసుకుని ఇప్పటివరకు మార్చలేదని దీనివల్ల



కార్మికులు నష్టపోతున్నారని వార్డ్ అసిస్టెంట్లకు కోల్ ఇండియా మాదిరి క్యాడర్ స్కీమును అమలు చేయాలని, ఏరియా ఆసుపత్రులలో వార్డ్ బాయ్ లకు,స్టాఫ్ నర్సులకు,జనరల్ అసిస్టెంట్లకు రిఫ్రెష్మెంట్ కొరకు ప్రత్యేక గదులు కేటాయించాలని డిమాండ్ చేశారు.వేజ్ బోర్డ్ లో అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి యాజమాన్యంపై ఒత్తిడి తేవడం వల్ల పి ఎల్ ఆర్ బోనస్ ను భారీగా పెంచుకోవడం జరిగిందన్నారు. అందుకే అన్ని యూనియన్లకు కార్మికులు సభ్యత్వం చెల్లించి కార్మిక సంఘాలను బలోపేతం చేసుకోవడం వలన ఐక్యత మరింతగా పెరిగి యాజమాన్యంపై కార్మిక సమస్యలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉందన్నారు.ఇప్పుడు ఇచ్చిన సభ్యత్వం ఆధారంగానే భవిష్యత్తులో జరగనున్న 12వ వేజ్ బోర్డ్ కు పరిశీలించే అవకాశం ఉన్నదని కొన్ని సంఘాల వలె దొంగ సభ్యత్వం చూపే అలవాటు సిఐటియుకు లేదని కార్మికులు స్వచ్ఛందంగా సభ్యత్వం ఇచ్చి ఆదరించాలన్నారు. సింగరేణిలో ఓట్లు ఉండడం రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం గెలిచిన సంఘాలను పట్టించుకోకపోవడం వలన కార్మిక సంఘాల మధ్య ఓట్ల తో వచ్చిన చీలికలతో కార్మిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.అందుకే సిఐటియుగా ఏరియాలో ఒక ఓటు, కార్పొరేట్ స్థాయిలో మరో ఓటు,రెండు ఓట్లు ఉండటం వలన రెండు సంఘాలు ఎన్నికైతే ఏరియా సమస్యలపై ఒక సంఘం కార్పొరేట్ సమస్యలపై మరో సంఘం యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో ధనిశెట్టి సురేష్,ఆగిడి రాజకుమార్,లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ 85 వర్ధంతి

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7**



మహాబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం: ఆదివాసీల యొక్క ఆరాధ్య దైవం కొమరం భీమ్ యొక్క 85 వర్ధంతి సందర్భంగా బయ్యారం మండలం రామాలయం సెంటర్ నందుగల కొమరం భీమ్ విగ్రహానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ వారు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నైజం సర్కారుతో విరోచితంగా పోరాడి అమరుడైన ఆదివాసీల ఆరాధ్యదైవం అమరజీవి కొమరం భీం వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో నేటి యువత హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బయ్యారం మండల జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ అలెం కృష్ణ,కమిటీ సభ్యులు మెస్సు రాజశేఖర్, కోటెం పుల్లయ్య,వట్టం శ్రీను,బొల్లి మాల్సూర్, వర్స లక్ష్మయ్య,ఊకె రామ్మూర్తి, అలెం హరీష్,గొగ్గల రామకృష్ణ, ఇర్ప రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ జీవితం నేటి యువతకు స్పూర్తిదాయకం:

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07**

మాన్యం వీరుడు కొమరం భీమ్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని,వారిని స్ఫూర్తిగా తీసుకొని గిరిజనులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తెలిపారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా జోడెఘాట్ నందు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణకుమార్,మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ హక్కుల కోసం నిజాం సర్కార్ తో పోరాడి వాటిని సాధించిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని, వారి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ



స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమం రాష్ట్ర పండుగ గా గుర్తిస్తూ అధికార ఉత్తర్వులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్య అభినందనీయం అది వారి



సేవలకు ఇచ్చిన నిజమైన గుర్తింపు అని చెప్పారు. వారు రగిలించిన విప్లవ స్ఫూర్తి ఒక్క గిరిజన జాతి కే పరిమితం కాలేదు అని సమాజంలో అన్ని వర్గాల్లో చైతన్యం కలిగించాయని తెలిపారు. కొమరం భీమ్ సేవలను స్మరించుకుంటూ వారికి నివాళి అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గిరిజన నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (అక్టోబర్ 7)**



సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని విప్ వేడుకొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉర్దూ అధ్యాపకుడు మృతి



ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ్మద్ మొహిద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయన సెలవులపై తమ గ్రామమైన నరసరావుపేటకు వెళ్లారు. తమ గ్రామం నుండి గుంటూరుకు వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడ్డారు. అధ్యాపకుని మృతితో జూనియర్ కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతో సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్న అహ్మద్ మొహిద్దీన్ మృతి చెందడం బాధాకరమని సహచర అధ్యాపకులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ ఇక అంధకారంలోకే

- నియోజకవర్గ మండలాలో గులాబీ జెండా ఎగురవేస్తాం
- ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ మండలాలో గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ . ధీమా వ్యక్తం చేశారు జన్నారం మండలంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరాగ.వారికి గులాబీ ఖండువ కప్పి జాన్సన్ నాయక్



పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వెళ్ళి ఓట్లు అడిగే పరిస్థితి లేదని ఒక యూరియా బస్తా ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు రైతులకు సమయానికి యూరియా ఇవ్వని ప్రభుత్వం ప్రజలకు ఏమి న్యాయం చేస్తుందని రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా జడ్పిటిసి ఎంపిటిసి స్థానాల గెలుపుకై పనిచేయాలనీ తెలంగాణ రాష్ట్ర తొలి



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలోనే ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నరని అన్నారు. నియోజకవర్గం ప్రజలు ఇప్పటి ఆయన అధికార పార్టీ కాంగ్రెస్ చేస్తున్న మోసాలను పసిగట్టి వారికి తగిన బుద్ధి చెప్పాలని స్థానిక ఎన్నికల్లో జరిగే పోటీలో బి ఆర్ ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డీఓకు ప్రజాసంఘాల వినతి




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్డీఓ భూమిరెడ్డి పావనికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు కెసి కృష్ణయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంధాని, సాధిక్ హుస్సేన్, ఆవాజ్ నాయకులు యస్థాని, డివైఎఫ్ఐ నాయకులు వాగాల శ్రీహరి, సీపీయం పార్టీ నాయకులు కె డేవిడ్ రాజు, జీ లక్ష్మిపతి, షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఎంవీఐ రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంధి, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల బహిష్కరణ దిశగా పెద్ద ఎల్లపురం గ్రామస్తులు

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 6 గంగారం.**

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు నగారా మోగింది.ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది.స్థానిక సంస్థల నిర్వహణకు ప్రధానమైన జడ్పీ చైర్మన్.జడ్పీటిసి.ఎంపీపీ.ఎంపిటిసి.

సర్పంచ్.వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి.బిసిలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో సైతం జారీ చేసింది.గంగారం మండలం కోమట్లగూడెం గ్రామ పంచాయతీ నందు 1364 ఓట్లు ఉండగా అందులో పెద్ద ఎల్లపురం గ్రామం నందు 450 ఓట్లు ఉన్నాయి.నాలుగు వార్డులు ఈ గ్రామానికి ఉన్నప్పటికీ ఒక్క వార్డులో రిజర్వేషన్ రాకపోవడంతో గ్రామంలోని ప్రజలందరూ ఓట్లను బహిష్కరిస్తున్నట్లు తీర్మానం చేసుకున్నారు.జనాభా నిష్పతి ప్రకారం ఓటర్ల సంఖ్యను బట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని



మమ్మల్ని ఓటు యంత్రాలుగా వాడుకుంటూన్నారని ఇకనైనా మాకు ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన పెద్ద ఎల్లపురం గ్రామస్తులు గుండగాని శ్రీధర్ రాధారపు కొమురయ్య. గిరగని ప్రవీణ్. సంతోష్. అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : సీడీపీఓ సునీలత




పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆత్మకూరు సీడీపీఓ సునీలత పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లి-1 అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, పోషక పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ సునీలత మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారని, రోజూ ఆహారంలో చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆమె వివరించారు. గర్భిణీలు, బాలింతలకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి బాలామృతం ప్లస్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజ, కార్యకర్త షకీలా, అంగన్ వాడీలు తదితరులు ఉన్నారు.